మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ, చిత్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులు

గ్రామసభలకు హాజరవ్వాలి

- ప్రభుత్వ నిధులపై ప్రజలకు చెప్పేం దుకు చక్కటి అవకాశం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 16: ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా నిర్వ హించే నాలుగైదు గ్రామస భల్లో ఎమ్మె ల్యేలు పాల్గొంటే అవగాహన వస్తుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మహబూ బ్‌నగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అ తిథిగా వైద్యా రోగ్య శాఖ మంత్రి హాజరై మాట్లా డారు. గ్రామస భల్లో ఎమ్మె ల్యేలు పాల్గొంటే క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలవా రీగా లబ్ధిదారులు, ఎన్ని నిధులు మంజూరయ్యాయనే అంశాలు గణాంకాలతో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు అధికారులు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభించనున్న పథకాల అమలులో భాగంగా నిర్వహించే గ్రామ సభల్లో ఎమ్మె ల్యేలు, ఇందిరమ్మ కమిటీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. 5రోజుల కార్యక్రమ సమాచారం నియోజకవర్గాల వారీగా ఎమ్మె ల్యేలకు అందజేయాలన్నారు. ఉమ్మడి జి ల్లాలో జరిగే రెండు, మూడు గ్రామస భలకు తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటామన్నారు. ఆర్‌అం డ్‌ఆర్ ప్యాకేజీ కింద ఉన్నవారికి పథకాల వర్తింపుపై క్షేత్రస్థాయిలో పరి శీలించి నిర్ణయం తీసు కోవాలన్నారు. జిల్లాల వారీగా గ్రామసభల నిర్వహణ, అధికార బృందాలకు ఏర్పాట్లు, కార్యా చర ణకు సంబం ధించిన వివరాలను ఆయా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వివరించారు. మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు ఆత్మీయ భరోసా పథకంపై ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి జూరాలకు 5టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రిని కోరారు. సమావేశంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ దామెదర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ రవినాయక్, ఎమ్మె ల్యేలు విజ యుడు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్లు విజ యేంధిర బోయి, బదావత్ సంతోష్, సంతోష్, ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల ప్రత్యేకా ధికారులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు: యువకుడు మృతి

వహీద్(ఫైల్)

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 16 : కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందిన ఘటన కౌకుంట్ల మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. కౌకుంట్లకు చెందిన అబ్దుల్ వహీద్(25) బుధవారం రాత్రి పుట్టపల్లి నుంచి కౌకుంట్లకు కారులో తన స్నేహితుడు రాజేశ్‌తో కలిసి వస్తున్నాడు. కౌకుంట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టుకు బలంగా ఢీకొట్టింది. వహీద్‌కు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు గమనించి చికిత్స కోసం జిల్లా దవా ఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆల పరామర్శ..

ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం వహీద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వహీద్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా, వహీద్ ఉద్యోగరీత్యా 10రో జుల్లో విదేశాలకు వెళ్లాల్సి ఉండగా ఈ ఘటన జరగడంతో కన్నీరు మున్నీరుగా విల పించారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కోటకొండను మండలంగా ఏర్పాటు చేయాలి

- రేవం త్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- నారాయణపేటలో మూడు రోజుల ధర్నా ప్రారంభం

నారాయ ణపేట, జనవరి 16 : ఎన్నికల సమయంలో మండలంలోని కోట కొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హన్మేశ్ డిమాండ్ చేశారు. కోట కొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గురువారం పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిం చనున్న ధర్నా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పడి న వెంటనే కోట కొండను మండల కేంద్రంగా ప్రకటిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్త యినా ఇప్పటి వరకు హామీ నెర వేర్చలేదని, హామీ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి స్పందించి కోట కొండ, గార్లపాడ్, కాన్‌కుర్తి గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని, లేని ప క్షంలో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏవో జయసు ధకు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ఏఐయూ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, రైతుసంఘం నాయకుడు చెన్నారెడ్డి, టీయూసీఐ జిల్లా కార్యదర్శి నర్సింహులు, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య, మా జీ ఎంపీటీసీ సునీత, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు హన్మేశ్

ఇసుక డంపులు సీజ్

మూసా పేట, జనవరి 16 : మండలంలోని పోల్కంపల్లిలో ఇసుక డంపులను ఆర్ఐ అరు ణ్‌కుమార్ సీజ్ చేశారు. గురువారం గ్రామస్తుల సమాచారం మేరకు ఆర్ఐ అరు ణ్‌కుమార్ పోలీసులతో వెళ్లి ఇసుక డంపులను పరి శీలించారు. దాదాపు 3 టిప్పర్ల ఇసుక ఉన్నట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

ఇసుక డంపులను పరిశీలిస్తున్న ఆర్ఐ

- అసంపూర్తిగా పంచాయతీ భవనాలు
- కేసీఆర్ సర్కారులోనే నిధుల మంజూరు
- కాంగ్రెస్ పాలనలో పట్టింపు కరువు
- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

మధ్యలోనే నిలిచిపోయిన మాదారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

పూర్తయ్యేదెప్పుడో..!

హన్వాడ, జనవరి 16 : మండలంలోని అయో ధ్యనగర్, మాదారం గ్రామాల్లో పంచాయతీ భవనాలు అసంపూర్తిగా దర్శన మిస్తున్నాయి. కేసీఆర్ హయాంలో ఈ భవనాలు మంజూరు చేయగా, సర్కారు మారడంతో పూర్తి కావడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా పనులు చేపట్టకపోవడంతో భవనాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ పథకం కింద ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు కాగా, భవనం పనులు మధ్యలోనే నిలి పివేశారు. ఎందుకు పనులు చేపట్టడం లేదని సంబంధిత కాంట్రాక్టర్లను అడిగితే బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశామని సమా ధానమిస్తున్నారు. మరికొన్ని గ్రామ పంచాయతీ భవనాలు మంజూ రైనా నేటికి పనులు కూడా ప్రారంభం కాలేదు. ప్రస్తుతమున్న పంచాయతీ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రజలు కోరు తున్నారు.

ఎడ్ల బండి గిరక పోటీలు

పోటీల్లో పరుగులు పెడుతున్న ఎద్దులు

మరికల్, జనవరి 16 : మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మరికల్ వికాస వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి ఎడ్ల బండి గిరక పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రాజ మూరు నవీన్‌కుమార్ 15 తులాల వెండి, రెండో బహుమతి వీరన్న 10 తులాల వెండి, మూడో బహుమతి అన్వర్ 5తులాల వెండి, నాలుగో బహుమతి వర్కూర్ ప్రవీణ్ 3 తులాల వెండిని విజేతలకు అంద జేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, రైతులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న గోపాలం

మక్తల్, జనవరి 16 : జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేసినట్లు షూటిం గ్‌బాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 20వరకు ఒడిశా రాష్ట్రం భువ నేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళల, పురు షుల పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులకు దుస్తులు అందించినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

నారాయ ణపేట టౌన్, జనవరి 16 : పట్ట ణంలోని హంసవా హిని ఉన్నత పాఠశాలలో 2013-14 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు గురువారం ఓ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం ఉపా ధ్యాయులను సన్మానించారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

మూసా పేట, జనవరి 16 : మండలంలోని జానంపేట జాతీయ రహ దారిపై బైక్‌ను కారు ఢీకొ ట్టిన ఘటనలో ఓ వ్యక్తికి గాయాల య్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. వనపర్తికి చెందిన హుస్సేన్ బాబా(సలీం) కొన్నేళ్ల కిందట భూత్పూర్ మండలంలోని తాటిపర్తికి వచ్చి అక్కడే నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అతడు వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే అతను గురువారం భూత్పూర్ వైపు నుంచి బైక్ వస్తూ మూసాపేట మండలంలోని జానంపేట జాతీయ రహదారిపై చక్రాపూర్ వైపు వెళ్లేందుకు రోడ్డు దాటు తున్నాడు. ఆ సమయంలో కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో అతడి కాలు విరి గినట్లు తెలిపారు. స్థానికులు అంబులెన్స్‌లో జిల్లా దవా ఖానకు తరలించినట్లు తెలిపారు.

అక్రమ కట్టడాలపై దృష్టిసారిస్తారా?

- నిబం ధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు
- పట్టిం చుకోని అధికారులు
- నేడు మక్తల్ మార్కెట్ పాలక వర్గం సాధారణ సమావేశం

మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనం

మక్తల్, జనవరి 16: మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కొంతమంది స్థలాన్ని కబ్జా చేసి అక్రమ కట్ట డాలు కొనసా గిస్తున్నప్పటికీ మార్కెట్ కమిటీ సిబ్బంది చోద్యం చూస్తున్నారే తప్పా.. అక్రమ కట్టడాలను నివారించడంలో విఫలమ య్యారని పలు వురు రైతులు, ట్రేడర్స్ ఆరో పిస్తున్నారు. మార్కెట్ యార్డులో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ట్రేడర్స్ ఏర్పాటు చేసుకునేలా గతంలో ఒక్కో ట్రేడర్స్‌కు 400 గజాల స్థలాన్ని కేటాయించడంతో 26 మంది యజమానులు దుకాణాలను నిర్మించుకోగా... అందులో కొందరు కిరాయి షాపుల్లో ట్రేడర్స్ నిర్వ హిస్తూ వచ్చారు. మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో 26మందికి రైతుల వద్ద ధాన్యాన్ని కొను గోలు చేసేందుకు లైసెన్సులు ఉన్నప్పటికీ కాలక్ర మేణా 13మంది మాత్రమే లైసెన్స్‌దారులు నేటివరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొను గోలు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ట్రేడర్స్ సంఖ్య తగ్గుముఖం పట్టడంతో ఖాళీగా ఉన్న షాపులు, వ్యవసాయేతర వ్యాపార నిమిత్తం భవనాలను అద్దెకిచ్చారు. కొంతమంది లైసెన్సుదారులు తమ దుకా ణాలను ఇతర వ్యాపారాలకు అద్దెకిచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనవరి 3న సంగెం బండ గవినోళ్ల రాధాలక్ష్మీరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్‌కు అన్ని సవాళ్లుగా మారాయి. మార్కెట్ యార్డులో నిబంధనల ప్రకారం భవన నిర్మా ణాలు కొనసాగించాలన్నప్పటికీ కోకా కోలా వ్యాపారి మార్కెట్ యార్డులో 400 గజాల స్థలాన్ని గతంలో వ్యాపారుల స్థిరా స్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుంచి పొంది, ఆ స్థలంలో బహుళంతస్తు నిర్మిస్తున్నారు. మార్కెట్ నిబంధనల ప్రకారం చేపట్టాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా వ్యవసాయ మార్కెట్‌లో అన్ని దుకాణాల కంటే 10ఫీట్లు ముందుకు నిర్మిం చడంతో పనులను అడ్డుకోవాల్సిన అధికారులు భవన నిర్మాణ యజమానితో కుమ్ముక్కయ్యారా అనే వదంతులు విని పిస్తున్నాయి. మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన భూమిని 10ఫీట్లకు పైగా కబ్జా చేసి బహుళ అంతస్తు నిర్మిస్తున్నా.. పనులను అడ్డు కోవడంలో అధికారులు విఫలమ య్యారు. నూతన పాలకవర్గమైనా అక్రమ కట్టడాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తుందా.. లేక అక్రమ కట్టడాలకు అను కూలంగా మారుతుందో వేచి చూడాల్సిందే..

ప్రహరీని కూల్చేసిన వైనం..

మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రహరీ నిర్మాణాన్ని రాత్రికి రాత్రే కూల్చేసినప్పటికీ, వారిపై చర్యలు తీసు కోవడంలో మార్కెట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. మార్కెట్ యార్డ్‌కు ఆనుకొని ఉన్న వెంచర్‌కు దారికావాలని ప్రభుత్వ ప్రహరీని కూల్చేసిన దుండగులపై చర్యలు తీసు కోవాలని రైతులు కోరు తున్నారు.

చర్యలు చేపడుతాం..

మక్తల్ మార్కెట్‌లో నిబం ధనల ప్రకారం భవన నిర్మా ణాలు చేపట్టే విధంగా చర్యలు తీసు కుంటాం. కోకోకోలా వ్యాపారి భవన నిర్మా ణాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వారిపై చర్యలు తీసు కునేందుకు వెనకాడం. మార్కెట్ యార్డులో ఎవరినీ ఉపేక్షించం. శుక్రవారం జరిగే సమావేశంలో సదరు వ్యాపారి భవన నిర్మాణంపై చర్చించి, ఏ విధమైన చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసు కొంటాం. తదుపరి చర్యలకు మార్కెటింగ్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తాం.

– గవినోళ్ల రాధాలక్ష్మీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, మక్తల్

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రశేఖర్

మక్తల్, జనవరి 16 : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ చంద్ర శేఖర్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం మక్తల్ పట్టణంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనలను పాటించకపోతే జరిమానా విధించడం జరుగు తుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి దండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు భాగ్యల క్ష్మీరెడ్డి, కృష్ణంరాజు, శివ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు..

నారాయ ణపేట, జనవరి 16 : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై వెంక టేశ్వర్లు సూచించారు. గురువారం పట్ట ణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు తని ఖీలు చేపట్టి హెల్మెట్ లేని 23 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ లే కుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమా దాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలను నివారించేందు కు స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. నెంబర్ ప్లేటు లేకుండా, త్రిబుల్ రైడింగ్ చేసినా, ర్యాష్ డ్రైవింగ్ చేసినా చర్యలు తీసుకుం టామన్నారు.

పారదర్శకంగా దరఖాస్తుల పరిశీలన

ఊట్కూర్, జనవరి 16 : అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కొత్తగా రేషన్‌కార్డును అందజేస్తుందని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఊట్కూర్, బిజ్వారం, మొగ్దుంపూర్ గ్రామాల్లో రేషన్‌కార్డు దరఖాస్తులను పరి శీలించారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరి ధిలో కొత్తగా రేషన్‌కార్డుల కోసం అందించిన 1,251 దర ఖాస్తుల పరి శీలనను వారం రోజుల్లో పూర్తి చేసేం దుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

భూముల సర్వే చేపట్టిన అధికారులు..

దేవరకద్ర, జనవరి 16 : మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు గురువారం భూముల సర్వే చేపట్టారు. బస్వాయిపల్లిలో తాసీల్దార్ కృష్ణయ్య , గూరకొండలో ఎంపీడీవో శ్రీనివాస్ సర్వేను పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26నుంచి రైతుభరోసా అందిస్తున్న నేపథ్యంలో సాగుకు యోగ్య మైన భూములను పరి శీలిస్తున్నట్లు తెలిపారు.

మరికల్‌లో..

మరికల్, జనవరి 16 : వ్యవసాయశాఖ అధికారులతో కలిసి తాసీల్దార్ అనిల్‌కుమార్ మండలంలో సాగుకు అను వుగా లేని వ్యవసాయ భూములు, ఇటుక బట్టీలు, వెంచర్లు, గుట్టలను సర్వే చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, మురళి, వ్యవసాయ శాఖ అధికారి దినకర్, ఏఈవో పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు : వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీవో ధనుంజయగౌడ్

ధన్వాడలో..

ధన్వాడ, జనవరి 16 : మండల కేంద్రంలోపాటు పలు గ్రామాల్లో తాసీల్దార్ సింధూజ, ఎంపీడీవో సాయి ప్రకాశ్ భూములను పరిశీలించారు. సాగు భూముల వివరాలు అందించాలని రైతులను కోరారు.

ఇంటింటి సర్వే..

మిడ్జిల్, జనవరి 16 : మండలంలో అధికారులు గురువారం ఇంటింటి సర్వే చేప ట్టినట్లు ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలుకు సంబం ధించి వివరాలను సర్వే చేసినట్లు వెల్లడించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జనవరి 16 : సంక్షేమ పథకాల లబ్ధిదారుల కోసం అధికారులు గురువారం గ్రామాల్లో సర్వే ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రెహమాన్, ఎంపీడీవో ప్రభాకరాచారి, ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఏవో మురళీధర్, ఎంపీవో శ్రీదేవి, పీఆర్ ఏఈ స్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కూచూర్‌లో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో జయరాంనాయక్

దరఖాస్తుల పరిశీలన

నవాబ్‌పేట, జనవరి 16 : మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్షేమ పథకాల మంజూరు కోసం ప్రజలు చేసుకున్న దర ఖాస్తులను గురువారం అధికారులు పరిశీలించారు. అలాగే గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, ప్లాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, తాసీల్దార్ శ్రీనివాస్, ఏవో కృష్ణకి శోర్, డీటీ గాయత్రి పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి 16 : అసంక్ర మిత వ్యాధిగ్రస్తుల వివరాలను ఎన్‌సీడీ ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి సూచించారు. గురువారం పట్ట ణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలతో అసంక్రమిత వ్యాధులపై సమీక్ష నిర్వహించి మాట్లా డారు. ప్రతి గ్రామంలో 30 ఏండ్లు పైబడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బీపీ, షుగర్‌తో బాధపడే వారందరికీ మందులు అందించాల్సిన బాధ్యత ప్రతి ఏఎన్ఎంపై ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఎంవో శ్రీనివాసులు, డీసీఎం వసంత, డీడీఎం స్నేహ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రూ.5,520 ధర పలికిన వేరుశనగ

నారాయణపేట టౌన్, జనవరి 16 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం 542 క్వింటాళ్ల వేరు శగ విక్ర యానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.5,520, కనిష్ఠంగా రూ.3,319 ధర పలికింది. 5 క్వింటాళ్ల అలసందలు విక్రయానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.7,570, కనిష్ఠంగా రూ.6,839 ధర పలికాయి. 52 క్వింటాళ్ల సోన విక్రయానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,509, కనిష్ఠంగా రూ.2,429 ధర పలికింది. 870 క్వింటాళ్ల ఎర్రకందులు విక్ర యానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.8,006, కనిష్ఠంగా రూ.6,032 ధర పలికాయి. 153 క్వింటాళ్ల తెల్లకం దులు విక్ర యానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.8,569, కనిష్ఠంగా రూ.7,550 ధర పలికినట్లు యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

మూసా పేట, జనవరి 16 : అడ్డాకుల మండలంలోని పెద్ద మున్గల్‌చే డ్‌లో 2003-2004 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన జహంగీర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెం దాడు. గురువారం మృతుడి స్నేహి తులు రూ.26వేలను జమచేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో చంద్ర శేఖర్, శ్రీనివాసులు, శ్రీనునాయక్, రాజు, నరేశ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం కేటాయించాలి

ధన్వాడ, జనవరి 16 : మండల కేంద్రంలోని సంత బజార్‌లో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం కేటాయించాలని గురువారం ఎంపీడీవో సాయిప్రకాశ్‌కు వినాయక యువజన సంఘం, షిరిడి సాయి యువజన సంఘం సభ్యులు విన తిపత్రం అందజేశారు.

ఏకకాల రుణ పరిష్కారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాగనూరు, జనవరి 16 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న లోన్లు ఏకకాల రుణ పరిష్కార పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెంక టేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాంక్, సహకార సంఘంలో 31 మార్చి 2018 నాటికి నిరర్ధక రుణ ఖాతాలుగా గుర్తించబడి 15 జనవరి 2025 నాటికి కొనసాగు తున్న రుణాల రైతులు ఏకకాల రుణ పరి ష్కార పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

షెడ్డు నిర్మాణానికి నగదు వితరణ

ఊట్కూర్, జనవరి 16 : మండల కేంద్రంలోని గోషాల హనుమాన్ ఆలయంలో షెడ్డు నిర్మాణానికి శ్రీనివాసులు రూ.2.30ల క్షల నగ దును గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

బహుమతులను అందజేస్తున్న మాజీ సర్పంచ్ అనసూయ

మమ్మదా బాద్, జనవరి 16 : సంక్రాంతి సందర్భంగా మండలంలోని నంచర్లలో ఆన్ లైన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 58మంది మహి ళలు పాల్గొనగా, ముగ్గురు విజేతలుగా ఎంపిక య్యారు. వీరికి గురువారం మాజీ సర్పంచ్ అన సూయ విజేతలకు బహుమ తులను అంద జేశారు. మొదటి బహుమతి వైష్ణవి రూ.2,116, రెండో బహుమతి విజయలక్ష్మి రూ.1,116, మూడో బహుమతి లక్ష్మి రూ.516 అందజేశారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరేశ్‌కుమార్, లాలు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌సాబ్ గంధోత్సవం

గంధం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్, జనవరి 16 : మండలంలోని జాజా పుల్‌లో గురువారం మదర్‌సాబ్ గంధోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పుర వీధుల గుండా గంధాన్ని భక్తుల కోలాహలం మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో మహ్మద్‌రఫీ, ఖాశీం, నబీ, మదర్‌సాహెబ్, చిన్నయ్య గౌడ్ చంద్రప్ప, మహె మూద్ తదితరులు పాల్గొన్నారు.

కేజ్‌వీల్స్‌తో రోడ్లు ధ్వంసం

మాగనూర్, జనవరి 16 : ట్రాక్టర్ యజమానులు, రైతుల స్వార్థానికి రహ దారులు ధ్వంసమవుతున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదన్న ధీమాతో ఇష్టారీతిన రోడ్లపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లను పరుగులు పెట్టిస్తుండడంతో రహ దారులు దారుణంగా దెబ్బతింటున్నాయి. మాగ నూరు నుంచి వర్కూర్, నేరడగం, ఉజ్జెల్లి వరకు, అలాగే వడ్వాట్ గేటు నుంచి వడ్వాట్, డీవీ సత్యారం, కొల్పూర్, మందిపల్లి వరకు దాదాపు 30 కిలో మీటర్ల ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసమ య్యాయి. అధికారు లెవరూ పట్టిం చుకోక పోవడంతో వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడపకుండా చర్యలు తీసు కోవాలని కోరు తున్నారు.

వర్కూర్ ప్రధాన రహదారిపై కేజీ విల్స్‌తో వెళ్తున్న ట్రాక్టర్